**Series : €ABA€** | **SET-4**

प्रश्न-पत्र कोड
**Q.P. Code** **7**

रोल नं.
**Roll No.** | | | | | | | | |

परीक्षार्थी कोड को उत्तर-पुस्तिका के मुख-पृष्ठ पर अवश्य लिखें ।
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **8** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **10** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుస సంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 కి యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.
- Please check that this question paper contains **8** printed pages.
- Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **10** questions.
- **Please write down the Serial Number of the question in the answer-book before attempting it.**
- 15 minutes time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

*

# తెలుగు

# TELUGU

సమయం : *2* గంటలు | మొత్తం మార్కులు : *40*

*Time allowed : 2 hours* | *Maximum Marks : 40*

**General Instructions :**

1. This Question paper contains **4** Parts **A, B, C, D**. All questions are ***compulsory*** and to be written in answer sheet only.
2. **Part – A** has **2** questions with **2** internal questions from each. Attempt any **one** from **2** questions. **(6 marks)**
3. **Part – B** has **one** question with **3** internal questions. Attempt all **three** questions. **(6 marks)**
4. **Part – C** has **one** question with **3** internal questions. Attempt any **one** question. **(5 marks)**
5. **Part – D** has **six** questions with **3** internal choice. Attempt all **six** question. **(23 marks)**
6. Read the instructions given in the main question before writing the answer.

*

సాధారణ సూచనలు :

1. ఈ ప్రశ్న పత్రం **ఎ, బి, సి, డి** అనే 4 విభాగాలను కలిగి ఉంది. అన్ని విభాగాల ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
2. 'ఎ' విభాగంలో **రెండు** ప్రధాన ప్రశ్నలలో **రెండేసి** అంతర్గత ప్రశ్నలు ఉంటాయి. **రెండు** ప్రధాన ప్రశ్నలలో **ఒక్కొక్క** అంతర్గత ప్రశ్నకు సమాధానం రాయాలి. **(6 marks)**
3. 'బి' విభాగంలో **ఒక** ప్రధాన ప్రశ్నలో **మూడు** అంతర్గత ప్రశ్నలు ఉంటాయి. **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. **(6 marks)**
4. 'సి' విభాగంలో **ఒక** ప్రధాన ప్రశ్నలో **మూడు** అంతర్గత ప్రశ్నలు ఉంటాయి. ఏదైనా **ఒక** ప్రశ్నకు సమాధానం రాయాలి. **(5 marks)**
5. 'డి' విభాగంలో **ఆరు** ప్రధాన ప్రశ్నలు ఉంటాయి. ఒక్కొక్క ప్రధాన ప్రశ్నలో **రెండు** అంతర్గత ప్రశ్నలు ఉంటాయి. ఒక్కొక్క ప్రశ్నకు సమాధానం రాయాలి. **(23 marks)**
6. సమాధానం రాసే ముందు ప్రధాన ప్రశ్నలో ఇచ్చిన సూచనలను చదవండి.

## PART – A

I. ఈ కింది వాటిలో **ఒక దానికి** అడిగిన విధంగా జవాబు రాయండి. **3 × 1 = 3**

1. కింది పద్యపాదానికి గురు, లఘువులను గుర్తించి గణ విభజన చేసి ఏ పద్యమో తెలిపి యతి స్థానం గుర్తించండి ?

   "ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపల నుండు లీనమై"

2. " శార్దూలం" వృత్త పద్య లక్షణాలను తెలపండి.

II. ఈ కింది వాటిలో **ఒక దానికి** అడిగిన విధంగా జవాబు రాయండి. **3 × 1 = 3**

1. "మా పొలంలో బంగారం పండింది" దీనిలో ఏ అలంకారం ఉన్నదో తెలిపి, దానిని వివరించండి.

2. అర్థంతరన్యాసాలంకారాన్ని లక్ష్య, లక్షణ సహితంగా వివరించండి.

## PART – B

III. కింది **గద్యాంశాన్ని** చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు తగిన సమాధానాలను రాయండి. **2 × 3 = 6**

ఆంధ్ర సాహిత్య పరిషత్‌కు వెన్నెముకలాంటివాడు శ్రీజయంతి రామయ్య పంతులుగారు. ఈయన గొప్ప పండితుడు, శాసనపరిశోధకుడు. ఈయన గోదావరి జిల్లా కోనసీమలో ముక్తేశ్వరం గ్రామంలో క్రీ.శ. 1860 జులై 18వ తేదీన జన్మించి రాజమండ్రిలో విద్యనభ్యసించి, పట్టభద్రుడై 1884 వరకు పిఠాపురం మహారాజా పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేశాడు. తర్వాత న్యాయవాద పరీక్షలో ఉత్తీర్ణుడై ప్రభుత్వ మండలాధికారి పదవిని చేపట్టి 1911 లో రాష్ట్ర

న్యాయాధీశుడిగా పిఠాపురం, బొబ్బిలి, వెంకటగిరి సంస్థానాధీశుల ప్రోత్సాహంతో "ఆంధ్ర సాహిత్య పరిషత్తు" ను ఏర్పాటు చేశారు. ఈయన ఐదువేల అమూల్యమైన తాళపత్ర గ్రంథాలను సేకరించారు. పరిషత్ పక్షాన ఆంధ్రసాహిత్య పరిషత్ పత్రికను ప్రకటించి అందులో 'రాయవాచకం', 'కవిజనాశ్రయం' వంటి ఎన్నో అముద్రిత గ్రంథాలను వెలుగులోకి తెచ్చారు. ఈయన 'ఆంధ్ర వాఙ్మయ వికాస వైఖరి' అనే విమర్శనాత్మక గ్రంథాన్ని " డిఫెన్స్ ఆఫ్ లిటరరీ తెలుగు", "ద్రవిడియన్ లెక్సికోగ్రఫీ" అనే గ్రంథాలను ఇంగ్లీషులో రచించారు. శ్రీ గిడుగు రామమూర్తిగారు ప్రారంభించిన వ్యావహారిక భాషోద్యమాన్ని తీవ్రంగా ప్రతిఘటించిన పండితులకు ఈయన బాసటగా నిలిచారు. వీరి నేతృత్వంలో పిఠాపురం రాజావారి తోడ్పాటుతో "సూర్యరాయాంధ్ర భాషా నిఘంటువు" అనే బృహన్నిఘంటువు నిర్మాణం ప్రారంభమైంది. ఈయన పరిశోధించి వెలువరించిన "శాసన పద్యమంజరి" సంపుటాలు తెలుగు భాషా చరిత్రకు, ఆంధ్రుల చరిత్రకు ఎంతగానో సహకరించాయి. ఈయన క్రీ.శ. 1941 ఫిబ్రవరి 19వ తేదీన మరణించారు.

**ప్రశ్నలు :**

1. శ్రీ జయంతి రామయ్యపంతులు గారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారు ?
2. శ్రీ జయంతి రామయ్యపంతులు గారు దేనికి బాసటగా నిలిచారు ?
3. శ్రీ జయంతి రామయ్యపంతులు గారు ఇంగ్లీషులో రచించిన రచనలు ఏవి ?

## PART – C

IV. కింది వాటిలో **ఒకదానికి 200** పదాలలో వ్యాసం రాయండి. **5 × 1 = 5**

1. నదుల అనుసంధానం – సాధ్యాసాధ్యాలు
2. విద్యార్థులు – సామాజిక సేవ
3. పర్యావరణ పరిరక్షణ

## PART – D

V. కింది వాటిలో **ఒకదానికి 20** వాక్యాలలో సమాధానం రాయండి. **4 × 1 = 4**

1. ప్రజాజీవనానికి నిలయం చాటుపద్యాలు ఎలాగో వివరించండి.
2. దాన గుణాన్ని వేమన ఏ విధంగా వివరించాడు ?

VI. కింది వాటిలో **ఒకదానికి** అర్థ సందర్భాన్ని వివరించండి. **2 × 1 = 2**

1. దర్శనములు వేఱు దైవంబదొక్కటి
2. ఈ పద్యాలు అక్షరాస్యుల నిత్యజీవితంలో అవినాభావంగా అల్లుకుపోయినవి.

VII. కిందిపద్యాలలో **ఒకదానికి** ప్రతిపదార్థ, తాత్పర్యాలు రాయండి. **4 × 1 = 4**

1. తడయక పుట్టిననా(డ తల్లిచే( దండ్రిచే విడువ(
   బడితి; నిప్పుడు పతిచేతను విడువ(బడియెద నొక్కొ!
   నుడువులు వేయు నింకేల ? యిప్పాటి నోములు దొల్లి
   కడ(గి నో(చితిని గాకేమి యనుచును గందె డెందమున.

2. రాముని డా(గురించి, నిను రావణు(డెత్తుక వచ్చువేళ, నీ

హేమ విభూష ణావళుల నేర్పడ ఋశ్య మహా(ద్రి పైచినన్

మే మవి తీసి దా(చితిమి, మీ పతి యచ్చటి కే(గుదేర(గా(

దామరసాప్త నందను(డు తా నవి సూపిన( జూచి మెచ్చుచున్

VIII. కింది వాటిలో **ఒకదానికి 20** వాక్యాలలో సమాధానం రాయండి. **4 × 1 = 4**

1. సత్య (ప్రాశస్త్యాన్ని గురించి శకుంతల దుష్యంతునితో ఏమని పలికింది ?

2. సీతాదేవి తన సందేశాన్ని హనుమతో ఏమని వివరించింది ?

IX. కింది వాటిలో **ఒకదానికి 20** వాక్యాలలో సమాధానం రాయండి. **4 × 1 = 4**

1. తెరచిన కళ్ళు నాటికలో డాక్టరు కళ్ళను సత్యం తెరిపించిన విధానం రాయండి.

2. చనిపోవాలనుకున్న కృష్ణవేణి పా(త్రను 'ఆశఖరీదు అణా' నాటికద్వారా విశ్లేషించండి.

X. కింది వాటిలో **ఒకదానికి 20** వాక్యాలలో సమాధానం రాయండి. **5 × 1 = 5**

1. 'అల్లసాని వారి అల్లిక జిగిబిగి' విషయాన్ని వివరించండి.

2. శతక లక్షణాలు తెలిపి నీకు వచ్చిన ఒక భక్తి శతకాన్ని గురించి సంక్షిప్తంగా రాయండి.

*